జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

14 ఫిబ్రవరి 2026 । శనివారం । హైదరాబాద్ । 4 పేజీలు




## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

**• చంద్రయాణగుట్ట పోలీసుల చొరవ • రికవరీ చేసిన 32 మొబైల్ ఫోన్ల అందజేత**

(సయ్యద్ మొబిన్, ఇదీ సంగతి)

హైదరాబాద్‌లోని చంద్రయాణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 32 మొబైల్ ఫోన్లను క్రైమ్ టీం విజయవంతంగా రికవరీ చేసింది. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రయాణగుట్ట ఏసీపీ ఏ. సుధాకర్ పాల్గొని వివరాలను వెల్లడించారు. చంద్రయాణగుట్ట ఎస్‌హెచ్‌వో, డీఐ పర్యవేక్షణలో క్రైమ్ టీం సభ్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 2026 సంవత్సరంలో ఇప్పటివరకు 32 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే అధైర్యపడకుండా సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఏసీపీ సూచించారు. ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం వల్లే ఫోన్లను త్వరగా గుర్తించడం సాధ్యమైందని ఆయన తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్ల ద్వారా జరిగే ఆన్‌లైన్ మోసాలు, అనధికారిక లావాదేవీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఫోన్ల రికవరీ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు ఏసీపీ వివరించారు. తమ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు చంద్రయాణగుట్ట పోలీసులకు, క్రైమ్ టీంకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

(హైదరాబాద్, ఇదీ సంగతి)

హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ చమన్ సర్కిల్‌లోని మెట్రో పిల్లర్ నంబర్‌ఏ-1398 సమీపంలో ఈనెల 12న ఒక గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి



ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సంఘటనా స్థలానికి చేరుకునేసరికి, ఆ వ్యక్తి చనిపోయాడని 108 అంబులెన్స్ సిబ్బంది ప్రకటించారు. మృతుడి వయస్సు 45-50 సంవత్సరాలుఉంటుందని తెలిపారు. ఎటువంటి వస్తువులు దొరకకపోవడంతో అతడిని గుర్తించలేకపోయారు. స్థానిక విచారణలో ఎటువంటి ఫలితం రాలేదు. మృతదేహాన్ని సంరక్షణ , తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఓజీహెచ్ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.